క్లుప్తంగా

క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలి



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

వెల్గటూర్: క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పని చేయాలని జగిత్యాల డిప్యూటీ డీఎంహెచ్‌వో నీలారపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎండపల్లి మండలం అంబారిపేటలో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధిపై రోగులకు అవగాహన కల్పించారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లవకుమార్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోరుట్ల: హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ఈ నెల 30వ తేదీన యాదవ సంఘాల జేఏసీ అధ్వర్యంలో నిర్వహించనున్న యాదవ ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్, జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయాదవ్, జగిత్యాల జిల్లా యాదవ అడ్‌హాక్ కమిటి అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. కోరుట్లలో సోమవారం పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. జనాభాలో పెద్ద మొత్తంలో ఉన్న యాదవులకు మంత్రి వర్గంలో స్థానం లేకపోవడం దురదృష్టకరమన్నారు. యాదవులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం ముఖ్య నాయకులు తొట్ల చిన్నయ్య, మాదరవేని రామాంజనేయులు, జాల వినోద్, ముక్కెర లింబాద్రి, తిప్పనవేని రవి, అంకం శంకర్, జాల చిన్నయ్య, ముక్కెర రాజగంగారాం, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్

మల్యాల: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అంగన్‌వాడీ టీచర్ మమత అన్నారు. గర్భిణులు, తల్లులకు అవగాహన కల్పించారు. మల్యాల మండలం తక్కళ్లపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ మమత పోషకాహారం ప్రాముఖ్యతను తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలకు అన్న ప్రాసన నిర్వహించారు. మూడేళ్ల పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రానికి పంపాలని, ఆట,పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తామని అన్నారు. కార్యక్రమంలో తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న అధికారులు

కథలాపూర్: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో విద్యార్థులకు సోమవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా సరస్వతీ పూజ చేశారు. అనంతరం విద్యార్థులకు అక్షరాలు దిద్దించారు. కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రాజేశ్, ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంఈవో శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అర్జున్, మాజీ సర్పంచ్ కంటె నీరజ, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడిపల్లి: మండలంలోని కొండాపూర్‌లో సోమవారం ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మండల విద్యాధికారి లక్ష్మీనర్సయ్య, తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. నూతనంగా నిర్మించిన యూకేజీ తరగతి గది, డ్యూయల్ డెస్క్ లను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం అబ్దుల్ అహ్మద్, పాఠశాల చైర్మన్ లక్ష్మి, హెచ్‌ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడొద్దు

ఇబ్రహీంపట్నం/మల్లాపూర్: విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడొద్దని మెట్‌పల్లి సీఐ అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, మల్లాపూర్ మోడల్‌స్కూల్‌లో డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భగా అయన మాట్లడుతు డ్రగ్స్‌కు అలవాటు పడితే విద్యార్థులు మంచి భవిష్యత్తును కొల్పోతారని చెడు అలవాట్లకు పాల్పడకుండ మంచి స్నేహితులతో కలిసి ఉండాలని తల్లిదండ్రులను గౌరవించాలని క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో తమకంటు ఒక గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. సోషల్ మీడియాకు అలవాటు పడోద్దని తెలిపారు. ఫోక్సో చట్టం, సైబర్ నేరాగాళ్లపై పై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వాహనాలు నడపాలని తెలిపారు. కార్యక్రమాల్లో ఎస్సైలు రాజు నాయక్,ఎస్సై రాజు,ప్రిన్సిపాల్ సంజీవ్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్యాల: విద్యార్థులు మద్యం, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, వాటి బారినడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ నీలం రవి అన్నారు. మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్‌తో కలిగే దుష్పరిమాణాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్సై నరేశ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మోతె శివరామ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత పట్టణమే లక్ష్యం

కోరుట్ల: పట్టణాన్ని డ్రగ్స్ రహిత పట్టణంగా చేయటమే లక్ష్యమని సీఐ సురేశ్ బాబు అన్నారు. ష్టటణంలోని పీఆర్‌బీఎం జూనియర్ కళాశాలలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్సన , ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను



మల్లాపూర్ మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మెట్‌పల్లి సీఐ అనిల్‌కుమార్

విద్యార్థులకు వివరించారు. వాటి వల్ల ఆరోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలను వివరించారు. డ్రగ్స్ వినియోగిస్తే ఎదురయ్యే చట్టపరమైన చర్యలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యార్థులకు అన్ని చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాంచంద్రం గౌడ్, పీఆర్‌బీఎం కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్,అధ్యాపకులు, విజయ్, సందీప్,రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

కొడిమ్యాల: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యం లో సోమవారంమాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే. వేణు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు, డ్రగ్స్, మద్యం తాడం అనేది ఒక వ్యసనంగా మారడం అనేది జబ్బు లాంటిదని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు సంబంధించి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమం లో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి, అధ్యాపకులు,విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



రాయికల్ నివాళి అర్పిస్తున్న నాయకుల



ధర్మపురిలో..



భారత సురక్షా సమితి ఆధ్వర్యంలో..

శ్యామప్రసాద్ ముఖర్జీ కి నివాళి

జగిత్యాలరూరల్/జగిత్యాలటౌన్/ధర్మపురి/రాయికల్/కథలాపూర్/మేడిపల్లి/పెగడపల్లి/వెల్గటూర్: భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం ఆయన చిత్రపటాలకు నివాళి అర్పించారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జమ్ము కాశ్మీర్ రాష్ట్రం పరిస్థితులను ప్రపంచానికి అర్థం చేసేలా ఉద్యమం నిర్వహించి ఏక్ దేశ్ మే దో నిషాన్ దో



సారంగాపూర్‌లో నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



కథలాపూర్‌లో నాయకుల నివాళి

విధానం నై చెలాగే నై చెలాగే అని నినదించారని పేర్కొన్నారు.ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. పెగడపల్లి, మద్దులపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్, భారత ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల సుపరిపాలన భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో బీజేపీ మండలాల అధ్యక్షులు, నాయకులు, బూత్‌ల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

బుగ్గారం: మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధిహామీ పథకం కింద జరిగిన పనులపై సోమవారం సంబంధిత శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నాలుగో విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలెకల తేదీ 01.04.2024 నుండి తేదీ 31.03.2025 వరకు నిర్వహించిన వివిధ పనులపై క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలో ఈజీఎస్ పథకం కింద చేపట్టిన మొత్తం పనుల వ్యయం రూ.28921463 కాగా వీటిలో మెటీరియల్ పేమెంట్ రూ.960872,కూలీల చెల్లింపులు రూ.27960592 ఉన్నాయి.

జరిమానాలు,రికవరీలు..

రికార్డుల పరిశీలనలో చేపట్టిన పనులు, చెల్లింపులకు మధ్య వ్యత్యాసాలు ఉండడంతో ఈజీఎస్ సిబ్బందితో పాటూ గ్రామాల కార్యదర్శులకు జరిమానా వేశారు. మొత్తం జరిమానాలు, రికవరీల విలువ రూ.34,117 గా అధికారులు తేల్చారు. కార్యక్రమంలో ఏపీడీ మదన్మోహన్,అంబుడ్స్‌మెన్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ డీవీవో దేవేందర్‌రెడ్డి,ఎస్‌ఆర్పీ తిరుపతి,ఎంపీడీవో అఫ్జల్‌మియా,ఏపీవో సృజన్,వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై గీత

జగిత్యాలరూరల్: సారంగాపూర్ మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారంతో కృషి చేస్తానని సారంగాపూర్ ఎస్సై గీత అన్నారు. సోమవారం సారంగాపూర్ ఎస్సైగా గీత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అసాంఘీక కార్యకలాపాలు అరికడతానని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎస్సై పేర్కొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత



మెట్‌పల్లి : మిషన్ భగీరథ నీటి సరఫరా రెండు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. పట్టణ శివారులోని వెంకట్రావుపేట వద్ద భగీరథకు సంబంధించిన ప్రధాన పైప్‌లైన్ లీకేజీ అయిందని పేర్కొన్నారు. మంగళ,బుధవారాల్లో నీటి సరఫరా ఉండదని,నీటిని పొదుపుగా వాడుకోవాలని మిషన్ భగీరథ అధికారులు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

వేంపల్లి ప్రాథమిక పాఠశాలకు ఎన్‌ఆర్‌ఐ చేయూత



చిన్నారులకు నోట్ బుక్స్ అందిస్తున్న నాయకులు

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలకు ఎన్‌ఆర్‌ఐ గెల్లు మల్లేష్‌యాదవ్(గొర్రెపల్లి) చేయూతనిచ్చారు. సోమవారం పాఠశాలకు రూ.20వేల విలువ గల నోట్‌బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బిట్ల నరేశ్, హెచ్‌ఎం హరిబాబు, ఎస్‌ఎంసీ చైర్మన్ మానస, వీడీసీ చైర్మన్ వంశీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండలంలోని మొగిలిపేట ప్రాథమిక పాఠశాలలో 25మంది విద్యార్థులకు సామాజిక కార్యకర్త తోకల రాజు సోమవారం ఉచితంగా నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు పాఠశాల దశలోనే చదువుతో పాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సొంత ఊరికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేముల శ్రీనివాస్, వీడీసీ చైర్మన్ వంగ శ్రీనివాస్‌రెడ్డి, రైటర్ రంగుల శ్రీనివాస్, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడుపునొప్పితో వృద్ధుడి బలవన్మరణం



వెల్గటూర్ : అనారోగ్య సమస్యలు, కడుపునొప్పితో ఓ వృద్ధుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఎండపల్లి మండలం గొడిశెలపేటలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గంగధరి కొమురయ్య (65) చాలారోజులుగా కడుపునొప్పి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. సోమవారం జీవితంపై విరక్తితో క్రిమిసంహారక మందు తాగాడు. కుటుంబసభ్యులు ధర్మారంలోని ప్రైవేటు హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతిచెందాడు. వృద్ధుడి భార్య లస్మవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



సారంగాపూర్: జగిత్యాల నుంచి సారంగాపూర్ మీదుగా బీర్‌పూర్ మండలానికి వెళ్లే దారిలో ఉన్న బీర్‌పూర్ ఘాట్‌పై చెట్ల కొమ్మలు రోడ్డుపైకి విస్తరించాయి. ఘాట్ మీద, బీర్‌పూర్ వైపు ఘాట్ దిగే సమయంలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. దీనితో ఘాట్‌పై ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఒకటికొకటి కనిపించక ప్రమాదరకంగా మారింది. ఆర్‌అండ్‌బీ అధికారులు ఘాట్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజేందర్, ఏఈ ఆర్‌అండ్‌బీ సెల్ నంబర్: 7702353270

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ



భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్: మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గూడు లేని పేదలకు నీడ కల్పించేందుకే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత, మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మామిడి లక్ష్మారెడ్డి, నల్ల బాపురెడ్డి, భూపెల్లి దేవయ్య, ఎండీ.జమాల్, నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని కొమటికొండాపూర్ లో 15 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు భూమిపూజ చేశారు. ఇళ్ల నిర్మాణం వేగంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సరిత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బుగ్గారం: మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన పలువురు లబ్ధిదారులు సోమవారం భూమిపూజ నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో శెకెల్ల,గోపులాపూర్,మద్దునూర్,వెల్గొండ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు.కార్యక్రమంలో నాయకులు నగునూరి నర్సాగౌడ్, బత్తుల తిరుపతి,రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కథలాపూర్: మండలంలోని గ్రామాల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు సోమవారం పట్టుకున్నారు. రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించామని అధికారులు పేర్కొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని బాలుర హాస్టల్‌లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని హాస్టల్ వార్డెన్ పెద్దులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. హాస్టల్‌లో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని 3వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదివే విద్యార్థులు గత సంవత్సరం చదివిన సర్టిఫికేట్, ఆదాయం, కులం, ఆధార్‌కార్డు, బోనఫైడ్ సర్టిఫికేట్‌లను దరఖాస్తుతో పాటు జత చేసి నేరుగా హాస్టల్‌లో ఇవ్వాలని పేర్కొన్నారు.

నేడు పెగడపల్లికి మంత్రి లక్ష్మణ్‌కుమార్ రాక

పెగడపల్లి: ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంగళవారం పెగడపల్లిలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రెడ్డి పంక్షన్‌హాలులో సాయంత్రం నాలుగు గంటలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

కిసాన్ మహోత్సవ సన్నాహక సమావేశంలో నేతలు

కోరుట్ల: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించే కిసాన్ మహోత్సవ సభ సన్నాహక సమావేశం నిజామాబాద్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సన్నాహక పమావేశంలో కోరుట్ల బీజేపీ నాయకులు పాల్గొన్నారు. కిసాన్ మహోత్సవ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాల్గొంటారని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ,మండల బీజేపీ అధ్యక్షులు బింగి వెంకటేశ్, పంచిరి విజయ్ కుమార్, నాయకులు రఘు, తిరుమల వాసు, మాడవేణి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా ఆకుల మహేశ్



రాయికల్: బీజేపీ రాయికల్ మండల అధ్యక్షుడిగా రామాజీపేటకు చెందిన ఆకుల మహేశ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు.

విద్యార్థులకు అభినందన



బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో సీఐ

రాయికల్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన పాయింట్ ఫైట్ విభాగంలో మనోజ్, రిత్విక్, కృష్ణ గోల్డ్ మెడల్ సాధించగా, అక్షయ్ సిల్వర్, క్రియేటివ్ ఫామ్ విభాగంలో రిత్విక్ గోల్డ్‌మెడల్, కృష్ణ సిల్వర్ మెడల్, హార్డ్ స్టైల్ విభాగంలో మనోజ్ గోల్డ్ మెడల్స్ జగిత్యాలలో జరిగిన కిక్‌బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరాటే మాస్టర్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిని ప్రిన్సిపల్ వేణుగోపాల్‌రావు, డైరెక్టర్ తిరుపతిరావు అభినందించారు.